

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం

శుక్రవారం 13-9-2024 పేజీలు 4


## వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్

సింహాచలం ఆలయ వైదికసిబ్బంది ఆధ్వర్యంలో గురువారం శాస్త్రోక్తంగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన జరిపించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసమూర్తి తెలియ జేశారు. గురువారం ఉదయం స్వామి వారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ పుష్పార్చణ అత్యంత మిగతా 2లో

## పారిశ్రామికీకరణతో యువతకు ఉపాధి అవకాశాలు

### అనకాపల్లి జిల్లా కలెక్టర్: విజయకృష్ణన్

కే.కోటపాడు, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్



పారిశ్రామికీకరణ లేకుండా అభివృద్ధి జరగదని, యువతకు ఉపాధి అవకాశాలు చేకూర్చవచ్చని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తితో జిల్లా కలెక్టర్ కలిసి ఆమె గురువారం మండలంలోని ఆర్లి, చింతపాలెం గ్రామాలను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేయబోయే (ఎస్ ఈ జెడ్) భూముల పరిశీలన అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్ ఈ జెడ్ నిర్మాణానికి కావలసిన 1012 ఎకరాలు భూమి ఆర్లి,చింతపాలెం, గరుగుబిల్లి రెవిన్యూ పరిధిలో ఉందన్నారు. 602 మంది రైతుల నుండి 700 ఎకరాలు డిఫారం మెట్టు భూములు, అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ కు మొక్కల పెంపకం కోసం కేటాయించిన 300 ఎకరాలు,మొత్తం కలిపి 1000 ఎకరాలు పైగా ఎస్ఇజడ్ కోసం కేటాయించేందుకు ప్రాథమికంగా నిర్ణయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ భూమి సేకరణకు రైతుల నుండి అనుమతి పొంది, వారి భూమితో పాటు వారి భూమిలోని చెట్లకు కూడా నష్టపరిహారం అందించిన తర్వాతే భూమిని ఎస్ఇజెడ్ కోసం అందించడం జరుగుతుందని అన్నారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, తాను ఎన్నికల ముందు ఇచ్చిన మిగతా 2లో

## హరిద్ర చూర్ణ కుంకుమ అలంకరణలో స్వయంభు విఘ్నేశ్వరుడు

చోడవరం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్



రాష్ట్రంలోనే మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న అనకాపల్లి జిల్లా, చోడవరం పట్టణంలో గల స్వయంభు విఘ్నేశ్వర స్వామి 6వ రోజు గురువారం హరిద్ర చూర్ణ కుంకుమ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా కార్యసిద్ధి విఘ్నేశ్వర స్వామి రోజుకో అలం కరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమం చిలి చలపతిరావు స్వామివారికి పసుపు, కుంకుమ, పుష్పాలతో విశేష అలం కరణ, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిస్తు న్నారు. స్థాని కులతో పాటు పరిసర గ్రామాలు, వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. కాగా గణపతి నవరాత్రి మహోత్స వాలలో భాగంగా ప్రతిరోజు రాత్రి వేల నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి.

## విద్యాగణపతిగా సంపత్ వినాయగర్ స్వామి



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్

శ్రీ విద్యాగణపతిగా శ్రీ సంపత్ వినాయగర్ స్వామి గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. నగరం నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తుల స్వామి వారిని దర్శించుకున్నారు. గణపతి హెూమం, నాదస్వర కచేరి, ఉభయ దాతలచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో నారాయణ సేవ 2500 మందికి చేపట్టారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి. తదుపరి విద్యగణపతి అవతారంలో మిగతా 2లో

### ఎస్కార్ట్ వాహనాన్ని ఢీకొన్న బోలోరు వ్యాన్

## మంత్రి సంధ్యారాణికి తృటిలో తప్పిన ప్రమాదం





విశాఖపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్

మంత్రి సంధ్యారాణి ఎస్కోర్టు వాహనాన్ని ఢీకొన్న బోలోరు వ్యాన్ తృటిలో తప్పిన మంత్రికి ప్రమాదం రామభద్రపురం మేజరున్యూస్ విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం ఆరిక తోట సమీపంలో జాతీయ రహదారిపై గురువారం ఉదయం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఎస్కోర్టు వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో8 మందికి గాయాలయ్యాయి. మంత్రి సంధ్యారాణి సాలూరు నుండి మెంటాడ మండలానికి కార్యక్రమానికి వెళ్తున్న ఆడికి తోట వైపు నుంచి వస్తున్న బొలెరో వ్యాన్ మంత్రి ముందు వెళ్తున్న ఎస్కార్ట్ వాహనాన్ని ఢీకొనడముఈ ప్రమాదం జరిగిందిని ఎస్సై వెలమల ప్రసాదరావు తెలిపారు. అయితే వెనుక కారులో కూర్చున్న మంత్రి సంధ్యారాణికి ఎటువంటి ప్రమాదం జరగ మిగతా 2లో

## రైతులతో సంఘాలు ఏర్పాటు చేయండి

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



పాడేరు సెప్టెంబరు 12,మేజర్‌న్యూస్

రైతులతో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నాబార్డు ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి దారులు గ్రూపులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సమాశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో రైతు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేత మవ్వాలని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సమస్యలను పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను పరిరక్షించాలని అన్నారు. గిరిజన ఆర్థిక పరిస్థితులు మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. సహజ సిద్ధమై చిరుధాన్యాలను సంరక్షాలను పేర్కొన్నారు. రైతులకు ఎరువులు వ్యవసాయానికి సాగుకు యంత్రపరికరాలు, ఉపకరణాలు అందించాలని సూచించారు. రైతులు మిగతా 2లో

## విశాఖను దేశంలోనే నెం.1 స్థానంలో నిలబెట్టాలి

**కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి -మేథోపరమైన విధానాలను అనుసరిస్తూ పథకాలను అమలు చేయాలి -దిశా సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేసిన విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ -భాగస్వామ్యమైన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, వివిధ విభాగాల అధికారులు**



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్

సమ్మిళిత అభివృద్ధి విధానాలను అవలంభిస్తూ... యువత ఉపాధికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ... విశాఖపట్టణం జిల్లాను దేశంలోనే నెం.1 స్థానంలో నిలబెట్టాలని దీనికి ప్రజా ప్రతినిధులు, అధికారులు అవిరళ కృషి చేయాలని విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వాటి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాలని, విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల అమల కొరకు కేంద్రం నుంచి వస్తున్న నిధులను సమృద్ధిగా వినియోగించాలని, లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాల తీరుతెన్నులు, సమస్యలు, ఎదురవుతున్న సవాళ్లు, అధికారుల సమన్వయం తదితర అంశాలపై గురువారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన దిశా (డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కో-ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ / జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ, మానటరింగ్ కమిటీ) సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సమీక్షించారు. ఈ క్రమంలో 29 విభాగాల పరిధిలో కేంద్రం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన, డిజిటల్ ఇండియా, నేషనల్ లైవ్ స్టాక్, గోకుల్ మిషన్, ప్రధాన మంత్రి మాతృవంద యోజన, నేషనల్ హెల్త్ మిషన్, జలజీవన్ మిషన్, పీఎం పోషణ్, ఖేలో ఇండియా, సంసద్ ఆదర్శ గ్రామ యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ప్రధాన మంత్రి విశ్వకర్మ తదితర 66 కేంద్ర ప్రాయోజిత పథకాల తీరుతెన్నులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా మిగతా 2లో

## పోరాట యోధుడికి ఘన నివాళి



అరకులోయ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్

ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన పోరాటయోధుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి(72)కి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నాయకులు గురువారం ఘన నివాళులర్పించారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయ భవనంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర, జిల్లా స్థాయిలో నాయకులు కిల్లో.సురేంద్ర, వి.ఉమామహేశ్వరరావు, పొద్దు బాలదేవ్, కిండంగి. రామారావు మాట్లాడుతూ పేదల పాలిట గొంతుకగా, నిజాయితీగా, రాజకీయ నాయకునిగా వెలుగుందిన సీతారాం ఏచూరి మరణం విచారకరమన్నారు. పోరాట యోధుడు సీతారాం ఏచూరి అనారోగ్యంతో తుది శ్వాస విడువడం సిపిఎంకు తీరని లోటు ఏర్పడిందని వారు చెప్పారు. సమాజంలో పేద ప్రజలకు, అణగారిన వర్గాలకు, కార్మికులకు కష్ట సుఖాలకు తోడుగా ఉంటూ, ప్రతి అన్యాయంపై తనదైన శైలిలో ప్రశ్నించి నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచారని వారు తెలిపారు. దేశం ఓ మంచి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని సురేంద్ర, ఉమామహేశ్వరరావు,బాలదేవ్, రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గెమ్మెలి.చినబాబు, కిల్లో.జగన్నాథం, పాంగి.సురేష్ కుమార్, కిల్లో.సహదేవ్, చిట్టిబాబు, మగ్గన్న, అప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌లోకి గ్రామీణం

**జీవీఎంసీలోకి 64 పంచాయతీలు -ఎయిర్ పోర్టు పనులతో పాటు మౌలిక సౌకర్యాల కల్పన మొదలు కావాలి : గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 12,మేజర్‌న్యూస్

భీమిలి నియోజకవర్గంలోని 64 పంచాయతీలు గల ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాలు జీవీఎంసీలో విలీనానికి ప్రతిపాదించినట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. దీంతో భీమిలి నియోజకవర్గమంతా జీవీఎంసీ పరిధిలోకి రానుందని వెల్లడించారు. గురువారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆనందపురం మండలంలో 26, పద్మనాభం మండలంలో 22, భీమిలి రూరల్‌లోని 16 పంచాయతీలు జీవీఎంసీలో కలపడంపై ఆయా ప్రాంతాల నాయకులు, ప్రజా ప్రతినిధులతో సమావేశమై వారి అభిప్రాయాలు కూడా తీసుకున్నానని వివరించారు. విలీనానికి వీరందరూ మద్దతు ప్రకటించిన తర్వాతే మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణకు లేఖ రాశానని చెప్పారు. 1.25 లక్షల ఓటర్లు, 2 లక్షల జనాభా గల ఈ ప్రాంతాలు విలీనం తర్వాత పదేళ్ల పాటు పన్నులు పెరగకుండా మినహాయింపు తీసుకుంటామని ప్రకటించారు. 2017లో తమ ప్రభుత్వ హయంలోనే కాపులుప్పాడ, చేపలుప్పాడ తదితర పంచాయతీల విలీనమై గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిందన్నారు. మధురవాడ- భీమిలి పట్టణ ప్రాంతాలు జీవీఎంసీలో ఉండగా వీటి మధ్యలో ఉన్న ప్రాంతాలు పంచాయతీలలో ఉండడం వల్ల పాలనాపరమైన ఇబ్బందులు రాకుండా విలీన ప్రతిపాదన చేశామన్నారు. విలీనం తర్వాత ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. ఉపాధి హామీ పథకం పనులు మరో ఏడాదిన్నర చేసుకునే అవకాశముందని పేర్కొన్నారు. 2026 మార్చి నాటికి ప్రారంభమయ్యే భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు తగ్గ మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన మిగతా 2లో



## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించాలి : జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్**




2 లో

## సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

**కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

నర్సీపట్నం సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్:

సీనియర్ సీపీఎం నేత సీతారాం ఏచూరి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు . ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అభిప్రాయపడ్డారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి దేశ ప్రజలకు సుపరిచితులయ్యారని అన్నారు. "నేను ఎంపీగా ఉన్నప్పుడు మిగతా 2లో

## 17 నుంచి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతా హై సేవా కార్యక్రమాలు

**అక్టోబర్ 2 న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ దివాస్ -జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్**

విజయనగరం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్



జిల్లాలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతా హై సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతా హై సేవా కార్యక్రమాలు జరుగుతాయని, అక్టోబర్ 2న మిగతా 2లో

## మంచి గొంతుక మూగబోయింది..

**ఏచూరి మృతికి సంతాపం వ్యక్తంచేసిన 'పల్లా'**

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్

గొప్ప కమ్యూనిస్టు పోరాట యోధుడు సీతారాం ఏచూరి అస్తమయంతో తెలుగు ప్రాంతం నుంచి ఎదిగిన ప్రశ్నించే ఒక మంచి గొంతుక మూగబోయినట్టు అయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. సీతారాం ఏచూరి అస్తమయంతో విద్యార్థి దశ నుంచి ఎదిగిన విద్యాధికుడు, పార్లమెంటేరియన్ ను దేశం కోల్పోయిందని సంతాపం ప్రకటించారు. కాకినాడలో జన్మించిన సీతారాం, విద్యార్థిగా సీతారాం ఏచూరి ఎంతటి వారితోనైనా భయం లేకుండా మాట్లాడేవారని చెబుతారు, విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో అడుగుపెట్టిన ఏచూరి దాదాపు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు, 2015లో విశాఖపట్నంలో జరిగిన సీపీఐ (ఎం) మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఆయన ఎన్నికయ్యారు. 2018లో రెండోసారి, 2022లో మూడోసారి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించారని చెప్పారు. ప్రజల గొంతుకగా ప్రభుత్వాలను నిలదీసి పార్లమెంట్లోనూ బయట కూడా ప్రజావాణిగా ఆయన మెలిగారని కొనియాడారు. ఆయనను కోల్పోవడం తెలుగు ప్రజలకే కాకుండా యావత్ దేశానికి ఒక తీరని లోటుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు శ్రీనివాసరావు వివరించారు. సమకాలీన రాజకీయాల్లో సీతారాం ఏచూరి తనదైన ముద్రవేశారని చెప్పారు.

## షాపులు తొలగింపులో ఉద్రిక్తత

**-జీవీఎంసీ సచివాలయం ప్లానింగ్ అధికారుల దౌర్జన్యం -ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే షాపులు తొలగింపు -తొలగించిన వైర్లుకు విద్యుత్ సరఫరా**



గాజువాక, మేజర్‌న్యూస్

జీవీఎంసీ 72వ వార్డు పరిధిలోనున్న వినాయక నగర్ ఉడా కాలనీలో ముందస్తు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే షాపులు తొలగించడం అన్యాయమని షాపుల బాధితులు గగ్గోలు పెడుతున్నారు. గురువారం సాయంత్రం 3 గంటల మిగతా 2లో



### పోలీసుల కళ్లుగప్పి

## పరారైన గంజాయి నిందితుడు!

**విశాఖలోని పీఎంపాలెం స్టేషన్‌లో చోటుచేసుకున్న ఘటన**

విశాఖపట్నం, సెప్టెంబర్ 12,మేజర్‌న్యూస్

పోలీసులు కళ్లు గప్పి ఓ నిందితుడు పరారైన సంఘటన విశాఖలోని పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. విజయనగరానికి చెందిన ఎర్నంటి కృష్ణను పలు కేసుల్లో అనుమానితుడిగా తేలడంతో క్రైం పోలీసులు ఇటీవల ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. అదే సమయంలో కృష్ణ గంజాయి లావాదేవీలు కూడా నిర్వహిస్తున్నట్టు తేలడంతో శాంతిభద్రతల పోలీసులు కూడా విచారించేందుకు అదుపులోకి తీసుకున్నారు. ఓ కానిస్టేబుల్‌ను ఆయనకు ఎస్కార్టుగా పెట్టారు. అయితే గురువారం సదరు ఎస్కార్టు కళ్లు గప్పి కృష్ణ పరారైపోయాడు. కృష్ణపై గతంలోనూ కేసులున్నట్టు పోలీసులు చెబుతున్నారు. విశాఖ నార్త్ ఇన్‌చార్జి ఏసీపీ పెంటారావు ఆదేశాల మేరకు కృష్ణ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# 'బగ్గ' చొరవతో ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లులకు మోక్షం

## సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ.



నరసన్నపేట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

సారవకోట మండలం పెండింగ్ 2014-19 సంవత్సరాలలో టీడీపీ ప్రభుత్వం స్థానిక శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి మండలం జన్మభూమి కమిటీ మెంబెర్, సర్పంచ్ ప్రతినిధి కత్తి"రి వెంకటరమణ సిఫారసుల మేరకు అర్హులుకు గుమ్మపాడు పంచాయతీ పరిధిలో 44 గృహలు, మండలం నాయకులు సిఫారసులు పరిగణలోకి తీసుకొని 1044 ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా ఇల్లు మంజూరు చేయగ దురదృష్ట చేత వైకపా సైకో ప్రభుత్వం వచ్చేక టీడీపీ ప్రభుత్వంలో హౌసింగ్ బిల్లులు పెండింగ్ పెట్టి పేదవారి పొట్టకొట్టి అర్థ ఇబ్బందుల్లోకి నెట్టేసి తమ సైకోఇజమా చూపరాని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ విమర్శలు గుప్పించారు. మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో రాష్టంలో భారీ స్థాయిలో అనగా వైకపాకి కనీసం ప్రతిపక్షంస్థాయి కూడా అవకా శం లేకుండా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడేక పెండింగ్ బిల్లులు చెల్లింపులకు రాష్టంలో టీడీపీ శాసనసభ్యులు, నాయకులు, కార్యకర్తలు ఒత్తిడి మేరకు బిల్లులు చెల్లించటకు హౌసింగ్ సిబ్బంది ద్వారా ప్రత్యేకమైన హౌసింగ్ యాప్ ద్వారా సర్వే చేసి పార్టీలకు అతీతంగా బిల్లులకు మోక్షం కల్పించడం శుభపరిణామం అని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ చెంచాల వెంకటేష్,ఫీల్డ్ అసిస్టెంట్ జన్ని సత్యం,టీడీపి నాయకులు పంగ అప్పారావు,ముద్దాడ వెంకటరమణ,శిమ్మ వాసుదేవరావు,శిమ్మ సింహాచలం,సోల ధర్మారావు తదితరులు పాల్గున్నారు.

## అంతర్జాతీయ చిత్రకళ ప్రదర్శనలో పూసపాటిరేగ విద్యార్థులు ప్రతిభ



పూసపాటిరేగ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

మండల కేంద్రమైన పూసపాటిరేగ జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనలో అరుదైన ప్రతిభ ప్రదర్శించినట్లు జెప్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలివాడ శంకర్రావు తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలోని హైదర్గూడ లో అంతర్జాతీయ ఎన్వాయిస్ చిత్రకళ అంతర్జాతీయ ప్రదర్శన పోటీలు చిత్రకళ బాలల సౌరబాలు పేరుతో జరిగాయి. ఈ పోటీలలో 12 దేశాలకు చెందిన వివిధ రకాల చిత్రాలు రాగా, వాటిలో పూసపాటి రాగా జప్పి ఉన్నత పాఠశాలకు చెందిన 26 మంది విద్యార్థులు చిత్రాలను పంపించడం జరిగింది. పంపిన చిత్రకళల్లో 4 బంగారు పతకాలు ఎంపిక కాగా, 9 జూరి అవార్డులను సాధించారు. ఈ చిత్రకలాల్లో ఎంపికైన వారిని అభినందిస్తూ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపికైన చిత్రాలన కార్యక్రమంలో పాల్గొని సృజనాత్మక సాధించిన విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందంతో కలిసి అభినందించారు.

# అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న

## మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్



నరసన్నపేట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

నరసన్నపేట మండలం రావుల వలస గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరైన మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని స్వయంగా వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. వినాయక చవితి సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భగవంతుని కృపతో ప్రజలందరూ ఆనందోత్సాహాలతో ఉండాలని కలిసిమెలిసి జీవించి విధానాన్ని అవలంబించుకోవాలని ఐకమత్యంతో ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ అందరినీ సంఘటిత పరుస్తుందని అన్ని దానాల్లోనికి అన్నదానం మిన్న అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరంగి మురళీధర్.. జడ్పిటిసి చింతు రామారావు , కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కోరాడ చంద్రభూషణ గుప్త, రాజాపు అప్పన్న, సర్పంచ్ పల్లి బుల్లయ్య, మాజీ సర్పంచ్ మూకళ్ళ కృష్ణ, మండల రైతు విభాగం అధ్యక్షులు మద్దు కృష్ణమూర్తి, అటవి శాఖ మాజీ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు తోట భార్గవ్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు బగ్గు రమణయ్య సర్పంచ్ ఆడారి సూరిబాబు, కోటిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పిల్లలకు మెరుగైన పౌష్టి ఆహారం అందించాలి

## స్పెషల్ ఆఫీసర్ గోవిందరావు



రామభద్రపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

అంగన్వాడి కేంద్రంలో పిల్లలకుమంచిపౌష్టికాహారం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందరావు సూచించారు మండల పరిధిలో తుప్పులపూడి గ్రామంలో గురువారం గ్రామసదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారుమెనుప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని గర్భిణీలు బాలింతరను వివరాలుఅడిగి తెలుసుకున్నారు పరిశీలన పరిశుభ్రంగా ఉంచి పిల్లలకు వేడి నీరు ఇవ్వాలని సూచించారు అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించారు విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచడంలో ఉపాధ్యాయులు కీలక భూమిక వహించాలని సూచించారు అలాగే మధ్యాహ్న భోజనం వంటను కూడా పరిశీలించారు విద్యార్థులంతా పాఠశాలలోనే భోజనం చేయాలని సూచించారు గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఈ గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని నేను వినియోగించుకుని సమస్యలు పరిష్కరించలని కోరారు అయితే గ్రామంలో ఉన్నరేవునుసమస్యలు పరిష్కరించాలని కొంతమంది రైతులు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ తాసిల్దార్ ఆకుల సులోచన రాణిఇన్సర్జీ ఎంపీడీవో అక్కారావు ఆర్డబ్ల్యు పార్వతి పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు విఆర్ఓ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

## 10 కేజీలు గంజాయి ద్విచక్ర వాహనం స్వాధీనం



బాడంగి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

మండలంలోని డొంకిన వలస ఎత్తు బ్రిడ్జి వద్ద గురువారం ఉదయం బాడంగి ఎస్సై జె తారకేశ్వరరావు ఆధ్వర్యంలో సమాచారం మేరకు వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వస్తుండగా అనుమానస్పదంగా అనిపించడంతో వారిని తనిఖీ చేయగా వారి వద్ద 10 కేజీల గంజాయి ఉన్నట్లు పోలీసులుగుర్తించడం జరిగిందనిబొబ్బిలి డిఎస్పి పి శ్రీనివాసరావు తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాడంగి ఎస్సై తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఇద్దరు వీఆర్వో లు తో కలసి ఎమ్మార్వో సమక్షంలో వారి వద్ద ఉన్న బ్యాగును తెరిచినట్లు ఆయన తెలిపారు గంజాయితో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు ఒరిస్సా రాష్ట్రం సిమ్లిగూడ బ్లాక్ దగ్గరలో ఉన్న జంగరాడ గ్రామానికి చెందిన దునా హంటల్ మరో వ్యక్తి బాలు హంటల్ అని వీరిద్దరి కి కలిసి వాళ్ల గ్రామానికి దగ్గరలో ఉన్న మరొక గ్రామంలో ఉన్న మూడో వ్యక్తి వీరికి గంజాయిని ఇచ్చాడని దానిని ఈ ప్రాంతంలో అప్పగించడానికి తరలించగా పట్టు పడ్డారని ఆయన తెలిపారు బొబ్బిలి పరిసరాల్లో మూడు ప్రాంతాల్లో కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు గంజాయి పై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని ఇదంతా విజయనగరం ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామాల్లో ఎవరైనా గంజాయి త్రాగేవారు ఉంటే తప్పనిసరిగా సమాచారం పోలీసులకు ఇవ్వాలని ఆయన కోరారు సమాచారం అందించిన వ్యక్తులు వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని కావున ప్రజలంతా సహకరించాలనిఆయన అన్నారు గంజాయి త్రాగే వారిని గుర్తిస్తే వారి ద్వారా సప్లై చేసేవారు సులువుగా దొరుకుతారని ఆయన అన్నారు గంజాయి సేవించి మీ జీవితాల్ని నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు గంజాయి సేవించి ఎవరైనా పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేస్తాం, మరింత లోతుగా దర్యాప్తు చేసి, గంజాయి మూలాలను వెలికి తీయాడం జరుగుతుంది అని ఆయన అన్నారు గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు దాడులు మరింత ముమ్మరం చేయాలని, వేరువేరు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టాలన్నారు. గంజాయి నియంత్రణకు వాహనాల తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఇది కాకుండా, ప్రతీ రోజూ ఆకస్మికంగా డైనమిక్ వాహన తనిఖీలు చేపడుతూ, గంజాయి రవాణ నియంత్రణకు చర్యలు చేపడుతున్నామన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులనే కాకుండా అక్రమ రవాణాకి కారకులైన ప్రధాన వ్యక్తులను గుర్తించి, అరెస్టులు చేయడం జరుగుతుందని తెలిపారు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్నందుకు బాడంగి ఎస్సై తారకేశ్వరరావును ప్రత్యేకింగా ఆయన అభినందించారు గతంలో కూడా చాలా బాగా ఆయన పనిచేసి నేరస్తులను పట్టుకున్నారని బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు పనితీరు చాలా బాగుందని ఆయన అభినందించారు బాడంగి ఎస్సై తో పాటు తెర్లాం హెడ్ కానిస్టేబుల్ కే నాగేశ్వరరావు కానిస్టేబుల్ సతీష్ లు కూడా సహాయ సహకారాలు అందించారని వారు కూడా పాల్గొన్నారు అని ఆయన అన్నారు ఎస్పీ ఆదేశాల మేరకు వీరికి రివార్డురోల్స్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.నారాయణ రావు, బాడంగి ఎస్సై జె.తారకేశ్వర రావు బాడంగి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## గిన్నెలకోట వంతెనల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్

పెదబయలు, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

వచ్చే జనవరి నాటికి వంతెనల నిర్మాణాలు పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. గురువారం పెదబయలు మండలంలో పంచాయితీ వివిధ గ్రామాలలో పర్యటించి వివిధ వంతెనల నిర్మాణ పనులను, గెడ్డలను పరిశీలించారు. గిన్నెలకోట వంతెనను జనవరి నెలలో ప్రారంభించాలని గిరిజన సంక్షేమ శాఖ ఈఈ నీ ఆదేశించారు. గిన్నెలకోట వంతెనకు ఎస్సీ ఏ పథకం కింద రూ. 140 లక్షలు మంజూరు చేసామని చెప్పారు. వంతెన నిర్మాణం జరిగితే గిన్నెలకోట,జాంగూడ,బూసుపుట్టు,గ్రామాలకు రహదారి సౌకర్యం ఏర్పడుతుందని చెప్పారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పిట్ట గుడ్లు, కోరంగి,మెట్టగూడ,కంచూరియా గ్రామాలకు రహదారి సదుపాయం ఏర్పడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె వేణుగోపాల్,ఎంపీడీవో వి గ్గింగ్స్,తాహసిల్దార్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సందర్శన

### పలు తనీఖిలు చేసిన మండల ప్రత్యేకాధికారి



తెర్లాం, సెప్టెంబరు 12, మేజర్‌న్యూస్:

గ్రామ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సందర్శన కార్యక్రమం అని ప్రత్యేకాధికారి వి.టి. రామా రావు అన్నారు. గురువారం వెలగ వలస గ్రామ సచివాలయంలో గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాలలు రైతు భరోసా కేంద్రాలు ఎం .డి.ఎం. పథకం నిర్వహణ రేషన్ షాపులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతీ గురువారం జరిగే గ్రామ సందర్శన కార్యక్రమం నీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కొన్ని వ్యక్తి గత సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను రైతులు అడిగి తెలుసుకున్నారు. అలాగే వర్షాలకు పూరిల్లు ఏమైనా దెబ్బ తిన్నాయా అని ప్రజలను అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. అలాగే ఎం. పి.డి. వో రామ కృష్ణ మండల విద్యాధికారి టు ఆర్.పాపారావు వైస్ ఎం.పి.పి చేపేన సత్య నారాయణ పలు శాఖలకు చెందిన అధికారులు అనది కారులు పంచాయితీ కార్యదర్శి వి. మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



## - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

పోలాకి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల లెవెల్ స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రిగ్స్ మీట్ ఆటల పోటీలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు శారీరిక మానసిక వికాసానికి ఎంతో అవసర మని,ఒక్క చదువు మాత్రమే కాకుండా క్రీడల పట్ల శ్రద్ధ వహించాలని,ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని,క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత మైన అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి,ప్రధానోపాధ్యాయులు ,వివిధ మండల పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మదేవిపేటలో గ్రామ సందర్శన

లక్కవరపుకోట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

మండలములోని జమదేవిపేట లో గురువారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యములో గ్రామ సందర్శన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రూపేష్ తాసిల్దార్ ప్రసాద్ రావు పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వరరావు మండల స్థాయి అధికారులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని సందర్శించినప్పుడు వివిధ సమస్యలను అధికారులు గుర్తించారు ప్రధానంగా గ్రామంలో గల సుబ్రహ్మణ్యం పంతులు ఇంటి నుండి మరిడమ్మ గుడి మీదుగా కొత్తగా కాలువ తవ్వటకు మరియు ఊర చెరువులో రెండవ మదుము రైల్వే లైన్ వేసే సమయంలో మరమ్మతులకు గురైనందున కొత్తది నిర్మాణం చేయమని రైతులు కోరి ఉన్నారు.. లెంక అప్పారావు ఇంటి నుండి రత్నం ఇంటి వరకు కాలువ రిపేర్ చేయమని కోరారు . జలజీవన మిషన్లో త్రాగునీటి కొళాయిలు వేయమని మహిళలు అడుగగా సదరు పనులు ప్రోగ్రెస్ లో ఉన్నదని అధికారులు తెలియజేసారు ఎస్సీ కాలనీలో.. కాలువ నీరు పారుటకు సమస్యగా ఉన్నందున. ఉపాధి హామీ పథకం ద్వారా । సోక్ పిట్ నిర్మాణము చేపట్టుటకు.. అధికారులు నిర్ణయించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ బావాజీ నాయుడు

### – ఆనందం వ్యక్తం చేస్తున్న నారాయణ వలస గ్రామ ప్రజలు



నరసన్నపేట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

నరసన్నపేట మండలం కరగాం పంచాయతీ నారాయణ వలస గ్రామంలో వారం రోజుల్లోగా పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తామని మాట ఇచ్చిన పంచాయతీ సర్పంచ్, వెలమ కార్పోరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ప్రతినిధి, పంగ బావాజీ నాయుడు. వారం రోజుల్లోగా నారాయణ వలసలోని పలు అభివృద్ధి పనులు ఇచ్చిన మాట ప్రకారం పూర్తి చేసినందుకు బావాజీ నాయుడును అభినందించిన నారాయణవలస గ్రామస్తులు. ఇంటింటికి కొలాయి నిర్మాణంలో భాగంగా రహదారులను చిద్రం చేయడం వల్ల పూర్తిగా ధ్వంసమైన రహదారులను, ప్రభుత్వ పాఠశాల ముందు రహదారి గోతులయంగా మారిపోవడంతో ఆ పనులను వారం రోజుల క్రితం పరిశీలించిన సర్పంచ్ బావాజీ నాయుడు. ఆ రోజే వారం రోజుల్లో పూర్తి చేస్తానని మాట ఇచ్చిన సంగతి విధితమే ఇచ్చిన మాట ప్రకారం పనులన్నీ నిర్వహించడంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పెదరామ అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే జయకృష్ణ



సీతంపేట, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:

సీతంపేట మండలపెదరామమలో అన్న దాన కార్యక్రమం లో హాజరు అయిన కూటమి అభ్యర్ధి జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ గారు ప్రతి ఒక్కరికీ అన్న ప్రసాదాలు వడ్డించటం మరియు వల్ల యోగ క్షేమాలు అడిగి తెలుసు కొని అలాగే పెద్దరామ వంతెన పరిశీలించి వీలైనంత త్వరగా దానిని నిర్మిస్తాం అని చెపుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నీ సందర్శించి అక్కడ తయారీ చేసిన మిల్లేట్స్ లడ్డు నీ అంగన వాడి సెంటర్స్ కి పంపిణీ జరిగేలా మీకు ప్రోత్సాహం కలిగిస్తను అని మాట ఇవ్వటం జరిగిందిఈ కార్యక్రమంలో NDA కూటమి మండల అధ్యక్షుడు తోట ముఖ లింగం , ఇమరక పవన్, రంగ నాదం,సర్వేశ్వర రావు, నిమ్మక చంద్ర శేకర్, ఈశర్, మురళి తది తరులు పలుగొన్నరుభినందించిన నారాయణవలస గ్రామ స్తులు. ఇంటింటికి కొలాయి నిర్మాణంలో భాగంగా రహదారులను చిద్రం చేయడం వల్ల పూర్తిగా ధ్వంసమైన రహదారులను, ప్రభుత్వ పాఠశాల ముందు రహదారి గోతులయంగా మారిపోవడంతో ఆ పనులను వారం రోజుల క్రితం పరిశీలించిన సర్పంచ్ బావాజీ నాయుడు. ఆ రోజే వారం రోజుల్లో పూర్తి చేస్తానని మాట ఇచ్చిన సంగతి విధితమే ఇచ్చిన మాట ప్రకారం పనులన్నీ నిర్వహించడంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రంపేట గెడ్డలో గల్లంతైన చందులూరు వ్యక్తి మృతి

## కుటుంబాన్ని ఆదుకుంటామన్న ఎమ్మెల్యే కోళ్ల



లక్కవరపుకోట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

గజపతినగరం నియోజవర్గం పరిధిలో గల గంట్యాడ మండలం చంద్రంపేట గ్రామంలో గల వాగులో శృంగవరపుకోట నియోజకవర్గం ఎల్.కోట మండలం చందులూరు గ్రామానికి చెందిన అప్పల బత్తుల సతీష్ (35) అనే యువకుడు అతని భార్య ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా భారీ వర్షం కారణంగా వాగుపై ఎక్కు నీరు రావడంతో బండి పైనుంచి జారిపడి ఇద్దరు గెడ్డవాగులు పడిపోయిన ఘటనలో గెడ్డలో గల్లంతు అయిన సతీష్ మృతి చెందాడు. భార్య ప్రమాదం నుంచి తప్పించుకున్నా సతీష్ గెడ్డలో కొట్టుకుపోవడం జరిగింది. ఈ సంఘటన విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జిల్లా ఆర్డీవో సూర్యకళ, గంట్యాడ మండలం ఎమ్మార్వో నీలకంటేశ్వర,ఎంపీడీవో భవాని,ఎస్సై సాయి కృష్ణ ఇతర అధికారులందరూ కూడా ఘటన స్థలానికి వచ్చి యువకుడు ఆచూకి కోసం రాత్రంతా గాలించినా దొరకలేదు ఆచూకీ కోసం APSDRF బృందాలు రంగంలోకి దిగి గెడ్డలో కొట్టుకుపోయిన యువకుడి మృతదేహాన్ని గురువారం ఉదయం కనుగొన్నారు దీనితో చందులూరు గ్రామంలో విషాద ఛాయలు అల ముకున్నాయి శృంగవరపుకోట నియోజవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆ కుటుంబాన్నీ ఓదారుస్తూ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద తగిన సహాయం చేసి ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండల మాజీ జడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులు నింపిన కిల్లంశెట్టి తవిటమ్మ

## – నేత్రదానంతో ఆమె సజీవంగానే ఉన్నారు – రెడ్ క్రాస్ ఐ టెక్నీషియన్ సుజాత



శ్రీకాకుళం , సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

శ్రీకాకుళం స్థానిక న్యూకాలనీ, డైమండ్ పార్క్, సాయి పార్వతి అపార్ట్మెంట్ లో నివాసముంటున్న, 74 సంవత్సరాలు గల కిల్లంశెట్టి. తవిటమ్మ గురువారం మృతి చెందగా, నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకొని, కుమారులు, ఎస్ఎస్ జ్యువలరీ అధినేతలు సత్యన్నారాయణ, శ్రీనివాస్, సురేష్ లు ముందుకు వచ్చి, రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకి తెలియజేయాగా, మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పి. సుజాత , బ్లడ్ బ్యాంక్ పీఆర్వో ఎన్. ఉమ శంకర్ ద్వారా ఆమె కార్నియాలు సేకరించి, విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. అనంతరం కిల్లంశెట్టి. తవిటమ్మ మృతికి సంతాపం తెలియజేస్తూ, దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ బి.మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. నేత్రదానం పై అవగాహన అవసరమని, తాను చనిపోతూ ఒకరి జీవితానికి వెలుగునివ్వటం హర్షణీయమన్నారు. నేత్రదానంతో మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత, ప్రజలు కృషి చేయాలని, నేత్రదానంతో ఆమె సజీవంగానే ఉన్నారని, ఐ టెక్నీషియన్ సుజాత తెలిపారు. నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 7842699321, 9701698408 చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.

# రోడ్డుపై పశువులతో భయం.. భయం..

టెక్కలి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:



మండల కేంద్రంలోనీ ప్రధాన రహదారి పై పశువులు తిష్ట వేయడంతో వాహన చోదికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతిరోజు సాయంత్ర వేళల్లో పశువులు మంద రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ రోడ్లలో తిష్ట వేయడంతో వాహనలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. రహదారిలో వాహనదారులు శబ్దాలు చేస్తే అవి ఎటు నుంచి ఎటువైపు దూసుకొని వస్తుందో తెలియక వాహనచోదకులు బిక్కుబిక్కు మంటూ వాహనాలు నడపాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు అంటున్నారు. టెక్కలి రహదారిలో ఉన్న పళ్ళు దుకాణాలు, కిరాని దుకాణాలు లో వ్యర్థ పదార్థాలను రోడ్లపై పారబోయడంతో వాటిని తినడానికి వచ్చి ఆ చుట్టుపక్కల రహదారిపైనే అడ్డంగా తిష్ట వేస్తున్నాయని స్థానికులు అంటున్నారు. దానివలన రహదారిలో పశువులు అడ్డంగా రావడంతో అనేకసార్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి రోడ్డుపై తిరుగుతున్న పశువులను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

## 'వృత్తిలో విలువులు పాటించిన ప్రముఖ న్యాయవాది'

టెక్కలి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:




న్యాయవాది వృత్తిలో విలువులు పాటించిన ప్రముఖ న్యాయవాది స్వర్గీయ డి గవరయ్య ని సీనియర్ న్యాయవాది పేడాడ బాబురావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలో స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం బార్ అసోసియేషన్ కు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది స్వర్గీయ డి గవరయ్య 97వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ న్యాయవాది పేడాడ బాబురావు మాట్లాడుతూ తన గురువు గవరయ్య వద్ద తాను విలువులుతో కూడిన న్యాయవాది వృత్తి ను నేర్చుకున్నానని, అవే నేడు సమాజంలో ఉపయోగపడుతున్నాయని అన్నారు. న్యాయవాదులు అందరు గవరయ్య పాటించిన నైతిక విలువులు పాటించి వృత్తి లో నిష్పక్షపాతంగా సేవలు అందించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ వివేకానంద, సెక్రటరీ ఎస్ దివాకర్, వైస్ ప్రెసిడెంట్, డి ధర్మరావు, ఏపీపీ ప్ రమేష్, న్యాయవాదులు, పి వైకుంఠరావు, పి సాయిరాజు, బి.కృష్ణమూర్తి, ఐ మల్లేసు, ఏం గోవింద్, పి మధుబాబు, ప్ ఆనంద్, ప్ చంద్రుడు, ఎల్ బాలకృష్ణ, ఏ వైకుంటరాప్, బి శ్రీనివాసరావు, డి భుజంగరావు, ఆర్ ప్రభుచంద్, మల్లేశ్వరరావు ,అమ్రుత్వల్లి తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ కేంద్రమంత్రి రామన్న

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ ఛైర్మన్ గా టీడీపీ నేత, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎన్నికయ్యారు. ఢిల్లీలో జరుగుతున్న 2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ లో 40 దేశాల సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పదవి రావడంతో జిల్లా మత్స్యకార సంఘం నాయకులు మరువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి,జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ దాసరాజు, మాజీ వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, జిల్లా మత్స్యకార నాయకులు పుక్కళ్ళ శ్రీను, సూరాడ ధనరాజు, వారధి చంటి, దుమ్ము రణ ప్రతాప్, సురాడ రాయుడు, శ్రీరంగం రాజులు, అట్ల దానేషు, దంగ నరసింహులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు దేశంలో ఇటువంటి ఉన్నత పదవులు అలంకరించిన నాయకులు ఎవరు లేరని, అటువంటి జాతీయ స్థాయిలో ఈ పదవి రావడం అదృష్టంగా భావిస్తున్నామని, ఈ చైర్మన్ పద వల్ల మన దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని నమ్మకం ఉందని పేర్కొన్నారు.

## 'పీఎం శ్రీ' పనులు పరిశీలించిన పాఠశాల శాఖ డిప్యూటీ డైరెక్టర్

నరసన్నపేట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:



నరసన్నపేట గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పీఎం శ్రీ పనులను గురువారం పరిశీలించిన రాష్ట్ర పాఠశాల శాఖ డిప్యూటీ డైరెక్టర్, శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి మస్తానయ్య. నరసన్నపేట ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పి ఎం శ్రీ ప్రోగ్రాం పనులు పనుల్లో భాగంగా పాఠశాలలో అభివృద్ధి పరుస్తున్న సైన్స్ లాబరేటరీలు, ఫిజికల్ ఫిట్నెస్ పెంపు చేయడానికి పాఠశాలల మైదానాలు మెరుగుపరచడం మొదలగు పనులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించి వేగవంతంగా పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరము ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, ఉపాధ్యాయుల పనితీరు,పాఠశాల నిర్వహణ మొదలగు విషయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక మహోత్సవం సందర్భంగా అన్నదానం



సీతంపేట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

సీతంపేట కాపు వీధిలో శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల్లో భాగంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చడం జరిగింది సభ్యులు బంగా రం బండి మురళి జనార్ధన రత్నాల త్రి నాద రా వు, రత్నాల చంద్రశేఖర్ పాల వలస ప్రకాష్ రాజు, ఇంటి వెంకటేష్ తదితరకమిటీ సభ్యులు పాల్గొన్నారు అలాగే పెదరామ గ్రామంలో స్థానిక ఎం ఎల్ ఏ ఎన్ కే జయ కృష్ణ, కూటమి నేతలు హిమరిక పవన్, మీకుఖలింగం, సాయి, బాలు, సర్పంచ్ తిరుపతి రావు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం



ఆమదాలవలస, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వెలుగు సీవో వినోద్ తెలిపారు. ఆముదాలవలస మున్సిపాలిటీలో కూరగాయల మార్కెట్ సమీపంలో గల వెలుగు కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యతపై గురువారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ మోసల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930, ఇన్సూరెన్స్ ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్ మాన్ టోల్ ఫ్రీ నెంబర్ 14448 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎటిఎం కార్డ్స్ వల్ల కలిగే ఉపయోగాలు తెలియచేసారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. డ్వాక్రా సంఘాల్లో మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంసీకే రాజేష్, ఆర్ పి భాగ్యలక్ష్మి, సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్ (చిన్నూ), రామరావు పాల్గొన్నారు.

## పెదరామ వంతెన త్వరగా నిర్మిచేంగుకు కృషి చేస్తా

### కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే జయకృష్ణ



సీతంపేట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

సీతంపేట మండలంపె దరామ లో అన్న దాన కార్యక్రమం లో హాజరు అయిన కూటమి అభ్యర్థి జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ. ప్రతి ఒక్కరికీ అన్న ప్రసాదాలు వడ్డించటం మరియు వల్ల యోగ క్షేమాలు అడిగి తెలుసు కొని అలాగే పెద్దరామ వంతెన పరిశీలించి వీలైనంత త్వరగా దానిని నిర్మిస్తాం అని చెపుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నీ సందర్శించి అక్కడ తయారీ చేసిన మిల్లెట్స్ లడ్డు నీ అంగన వాడి సెంటర్స్ కి పంపిణీ జరిగేలా మీకు ప్రోత్సాహం కలిగిస్తను అని మాట ఇవ్వటం జరిగిందిఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి మండల అధ్యక్షుడు తోట ముఖ లింగం , ఇమరక పవన్, రంగ నాదం,సర్వేశ్వర రావు, నిమ్మక చంద్ర శేకర్,ఈస్వర్,మురళి తది తరులు పాల్గొన్నారు.

## ఏచూరిగారికి ఘన నివాళులు



మక్కువ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

మక్కువ మండలంలోని పనసబద్ర పంచాయతీ దుగ్గేరు గ్రామంలో గురువారం కామ్రేడ్ ఏచూరిగారికి ఘన నివాళులు అర్పిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగునాయుడు, మండల కన్వీనర్ తాడంగి ప్రభాకర్, దుగ్గేరు శాఖా కార్యదర్శి కె ఆనంద, గౌరమ్మ, శ్రీను. ఈ సందర్భంగా కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి వామపక్ష భావజాలమువైపు ఆకర్షించారని తరువాత సిపిఎం పార్టీలో చేరి కీలక బాధ్యతలు నిర్వహించారన్నారు. ఆయన జీవితాన్ని పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని,మతతత్వంను నిలువరించేందుకు 1998 లో యునైటెడ్ ప్రభుత్వం, 2004లో యూపిఏ ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. ఏచూరి ఆశయాలను వామపక్ష వాదులు అందరూ ముందుకు తీసుకు వెళ్ళాలని ఈ సందర్బంగా తెలిపారు.

### వరద బాధితుల

## సహాయం కోసం చిట్టి చేతులు చేయూత

ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:




ప్రకృతి వైపరీత్యం కారణంగా నష్టపోయిన విజయవాడ వరద బాధితుల కోసం తమ స్కూల్ తరపున సహాయం చేసేందుకు కృషి చేస్తున్నామని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బెవర నారాయణ అన్నారు. సరుబుజ్జిలి మండలం రొట్ట వలస గ్రామంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో వరద బాధితుల కోసం విరాళాలను గురువారం సేకరించారు. స్కూల్ తరపున యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్వచ్ఛందంగా విరాళాలను అందజేశారు. అందరి వద్ద సేకరించిన విరాళాలను విజయవాడలో గల సీఎం సహాయ నిధికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆపద సమయంలో ఒకరికి ఒకరు చేయూత అందించుకోవాలని తెలిపారు. సీఎం సహాయ నిధికి నేరుగా విద్యార్థులే విరాళాలు అందజేయడం వలన వారికి సేవాగుణం అలవాటు చేయవచ్చునని తెలిపారు. మానవతా విలువలు పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు చరణ్, హరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఎన్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలన్న డిమాండ్‌తో రాస్తారోకో

రావికమతం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

ప్రమాదాలకు నిలయంగా మారిన బి ఎన్ రోడ్డుకు యుద్ధ ప్రాతిపదికన మరమత్తు చేపట్టాలని కొత్తకోట శాంతి ఆటో యూనియన్ ప్రతినిధి బుంగా బుల్లిబాబు డిమాండ్ చేశారు. ప్రతిరోజు చోడవరం నుంచి రోలుగుంట వరకు ఏదో ఒక చోట ఈ రహదారి మనుషుల ప్రాణాలను బలి కోరుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని నివారించకపోతే గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతాయని భయభ్రాంతులకు గురయ్యారు. గత ప్రభుత్వం ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తయినప్పటికీ కనీసం రోడ్డుపై ఏర్పడిన గోతులను సైతం పూడ్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన ద్వారా ఈ రహదారిని అభివృద్ధి పరచుకోవాలని యూనియన్ సభ్యుల తీర్మానం మేరకు ఈనెల 13 శుక్రవారం కొత్తకోట హై స్కూల్ వద్ద భారీ స్థాయిలో రాస్తారోకో చేపట్టాలని నిర్ణయించుమన్నారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనలని ఆయన పిలుపునిచ్చారు.

# సమస్యలు పరిష్కారానికే గ్రామ సందర్శన



బాడంగి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకునిగ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారానికే గ్రామ సందర్శన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు గురువారం ఆయన ఆధ్వర్యంలో భీమవరంలో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు చిన్నారులు బాలింతలు గర్భిణీ స్త్రీలు పోషక విలువలు కలిగిన పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో ఆంజనేయులు మరియుఐ సి డి ఎస్ పి ఓ కే రాజ్యలక్ష్మి అన్నారు జాతీయ పోషకాహార మాసోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం పై చిన్నారులు గర్భిణీ స్త్రీలు బాలింతలకు వారు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన ప్రతి బిడ్డకు అదనపు పౌష్టిక ఆహారము అందివ్వాలని అన్నారు ఆరోగ్యానికి పోషక అవసరాన్ని తెలియ చెప్పడంతో పాటు పోషక పదార్థాలు లోపము వలన రక్తహీనత తక్కువ బరువుతో పిల్లలు జన్మించడం పిల్లలకు సరిగా ఎదుగుదల లేకపోవడం తదితర అంశాలపై వారు అవగాహన కల్పించారు అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టిక ఆహారం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు ఎంపీడీవో సమక్షంలో ఐసిడిఎస్ పిఓ కే రాజ్యలక్ష్మి మరియు అంగన్వాడీ వర్కర్స్ గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు చేసి పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు తదుపరి పిల్లల బరువు ఎత్తులను కొలిచి దస్త్రాలను పరిశీలించారు అంగన్వాడి స్టాల్ ను ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో వారి తో పాటు ప్రభుత్వాధికారులు గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు ప్రజలుఅంగన్వాడి సూపర్వైజర్ వై వి నాగమణి ఆయా గ్రామాలఅంగన్వాడి వర్కర్స్ చిన్నారులు బాలింతలు గర్భిణీ స్త్రీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాలక్షేప గ్రామ సందర్శన కార్యక్రమం

పూసపాటిరేగ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:



రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు అయ్యాక జిల్లా కలెక్టర్ అంబేద్కర్ చొరవతో పంచాయతీల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ లేని ఈ వినూత్న కార్యక్రమాన్ని విజయనగరం జిల్లాలోనే ప్రవేశపెట్టి ప్రతి గురువారం ఆయా మండలాల్లోని ఒక పంచాయతీని ఎంపిక చేసి ఆ పంచాయతీలో ఉన్న సమస్యలను ఆయా మండలాల్లో ఉన్న అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. కలెక్టర్ మానస పుత్రిక అయిన గ్రామ సందర్శన కార్యక్రమం ఆలోచన మంచిదైనప్పటికీ క్షేత్రస్థాయిలో కాలక్షేప గ్రామ సందర్శన కార్యక్రమంగా నీరు గారు తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఇందుకు ఉదాహరణ చౌడువాడ పంచాయతీలో గురువారం నిర్వహించిన గ్రామ సందర్శన ఇందుకు సాక్ష్యం అని చెప్పవచ్చును. చౌడువాడ పంచాయతీ పరిధిలో చౌడువాడతో పాటు కృష్ణాపురం, కోనాయపాలెం, కొణతాలపాలెం, రోలు చొప్పుడి, రీసిపేట గ్రామాలు ఉన్నాయి. ఈ పంచాయతీ లో ఉన్న గ్రామాలలో అన్ని శాఖల అధికారులు హాజరై సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. కానీ మండల స్థాయి అధికారులు ఉదయం 11:30 గంటల వరకు గ్రామ సచివాలయంలోనే కాలక్షేపం చేయాల్సి వచ్చింది. మండల స్థాయి అధికారులు కూడా సగం మంది శాఖ అధికారులు దొమ్మ కొట్టడంతో సమస్యలు చెప్పుకుందామనుకునే గ్రామస్తులకు నిరాశనే మిగిలించినట్లు అయింది. తాసిల్దార్ గోవింద చౌడువాడ గ్రామ సచివాలయానికి వచ్చి పది నిమిషాలు అక్కడే ఉండి తర్వాత స్థానిక పాఠశాలకు వెళ్లి పరిశీలించిన వెంటనే మధ్యలోనే వెనుతిరిగి పోయారు. ముఖ్యమైన శాఖలైన మండల ఇంజనీరింగ్ అధికారి గాని, మండల విద్యుత్ శాఖ అధికారి గాని, ఆర్డబ్ల్యూఎస్, ఐకెపి, ఇరిగేషన్, హార్టికల్చర్, హౌసింగ్ శాఖ అధికారులు ఎవరూ రాకుండా ముఖం చాటేయడంతో గ్రామ సందర్శన కార్యక్రమం మొక్కుబడి సందర్శన కార్యక్రమంగా మారిపోయింది. అధికారిక క్షేత్ర పర్యటన కార్యక్రమం ఆలస్యంగా చౌడువాడలో పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి గ్రామ వీధులను చూడకుండానే పక్క గ్రామమైన కోనాయిపాలెం గ్రామానికి వెళ్లి అక్కడ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను మొక్కుబడిగా పరిశీలించి మామ అనిపించారు. ఆ పక్క గ్రామమైన కొణతాలపాలెం గ్రామానికి అధికారులు వెళ్ళకుండానే రోలు చొప్పుడి గ్రామానికి వెళ్లి కార్యక్రమాన్ని మమ అనిపించడం పలు విమర్శలకు తావిస్తోంది. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని శాఖల అధికారులు కేటాయించిన పంచాయతీలో ఉంటూ సమస్యలను పరిష్కరించాల్సి ఉండగా మధ్యలోనే అధికారులు జారుకోవడం గమనార్హం.

## నేడు విద్యుత్ అంతరాయం

మక్కువ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:



మండల కేంద్రంలోని పలు గ్రామాలకు, మక్కువ మండలం సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్కు అంతరాయం ఉంటుందని మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె గోపాలరావు నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. మావుడి 33కేవి సబ్బటేషన్, 11కేవి శంబర ఫీడర్పైన పియంఐ లైన్ పైన తొలగిస్తున్న కారణంతో ఉదయం 8 గంటల నుండీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంటివలస, చెముదు, యస్ఆర్పురం, తోటవలస, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని,దీనిపై వినియోగదారులంతా సహకటించాలని ఆయన కోరేరు.

## ఇసుక స్టాక్ పాయింట్ పరిశీలన

### గనుల శాఖ డిడి సూర్య చంద్రరావు

బొబ్బిలి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:



బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ ను గురువారం గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ సూర్య చంద్రరావు పరిశీలించారు. ఇసుక కొరత లేకుండా చూడాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఈయనతో పాటు బొబ్బిలి తహసీల్దార్ ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు అందని లబ్ధిదారుల వివరాలు సేకరణ



మెలియాపుట్టి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎన్టీఆర్ ఇండ్ల నిర్మాణాలు, పెండింగ్ బిల్లులు వివరాలను అధికారులు గురువారం పరిశీలించారు.ఈ సందర్భముగా ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా 2016బి18వ సంవత్సరములో నిర్మించిన ఇల్లు,పాత హౌసింగ్ పెండింగ్ బిల్లులు, బిల్లులు అందని లబ్ధిదారుల వివరాలు సేకరణ,తదితర వాటిని పరిశీలించినట్లు హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రకుమారి, ఏవో తిరుపతి పట్నాయక్, అనపాన రాజశేఖర్ రెడ్డి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ దట్టి సూర్యారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సవర వసంతకుమారి,పంచాయతీ కార్యదర్శి అప్పారావు , లబ్ధిదారులు ,తదితరులు పాల్గొన్నారు.

## అన్న సమారాధనకు విశేష స్పందన

మక్కువ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:



ఇమండల కేంద్రం మక్కువలోని కుమ్మరి, పెంట్రెడ్డి విధులలో శుక్రవారం ఏర్పాటు చేసిన అన్న సమారాధనకు విశేష స్పందన లభించింది. వినాయక నవరాత్రులు సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని ఏ కార్యక్రమమైనా, ఎక్కడైనా ముందుండి నడిపించే జననేతైన మండల వైసీపీ నాయకులు మావుడి రంగునాయు డుగారు సమక్షంలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, యువత అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

## వరద బాధితులకు అమర జ్యోతి స్కూల్ విద్యార్థులు విరాళాల సేకరణ

పాతపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

పాతపట్నం మండల కేంద్రంలో వరద బాధితుల సహాయార్థం విజయవాడ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుడమేరు పొంగడంతో విజయవాడ మొత్తం జలమాయమైంది,వర్షాలతో వరదల్లో చిక్కుకొని సర్వం కోల్పోయి నిరాశ్రయులైన విజయవాడ వరద బాధితులకు అండగా తమ వంతు సహాయం చేసేందుకు. అందరిని కాకపోయినా కొందరికైనా సాయం చేయాలనే ఉద్దేశం తో వరద బాధితుల సహాయార్థం",వరద బాధితులకు చేయూత-వారి మనోవేదన దూరంకు ఊత.""ఆదుకోవాలి వరద బాధితులకు అపన్న హస్తం కావాలి వారి కష్టాలకు".అంటు అమరజ్యోతి అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి తమ వంతు సాయం గా విరాళాలను సేకరించి వరద బాధితులకు సాయం చేయాలనే ఉద్దేశంతో అమరజ్యోతి వైస్ ప్రిన్సిపాల్ మురళీకృష్ణ అధ్యక్షతన విరాళాలు సేకరిస్తున్నామని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో స్పందించి వరద బాధితులకు అండగా నిలిచే విధంగా తమ వంతు సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుపతికి ప్రత్యేక రైలు

ఆమదాలవలస, సెప్టెంబర్12, మేజర్‌న్యూస్:

ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే దసరా పండగను దృష్టిలో పెట్టుకొని ప్రజల సౌకర్యార్థం శ్రీకాకుళం నుండి తిరుపతికి(రైలు నెం.07 443) తిరుపతికి (రైలు నెం.07442) ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.07443 రైలు అక్టోబర్ 7 నుండి నవంబర్ 11 తేదీ వరకు నడుస్తుందన్నారు.ప్రయాణికులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారుల ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఏచూరి మృతి సీపీఎంకు తీరని లోటు

### సిపిఎం నాయకులు



బొబ్బిలి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకరరావు అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన ఏచూరికు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కార్మికులు, రైతులు, కష్ట జీవులు పక్షాన నిరంతరం పోరాటం చేశారన్నారు. ఏచూరి మరణం బాధ కలిగించిందన్నారు. ఏచూరి ఆశయ సాధనకు పోరాటాలు చేస్తామని చెప్పారు.

## ఎస్.ఐ రాజేష్‌కు వీడ్కోలు



మెలియాపుట్టి, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

సాధారణ బదిలీలో భాగంగా మెళియాపుట్టి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న టి.రాజేష్ కు శ్రీకాకుళం కు బదిలీ చేస్తూ ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా గురువారం పాతపట్నం బీజేపీ ఇన్చార్జ్ డాక్టర్ సలాన శరత్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి బదిలీపై వెళ్తున్న ఎస్సై రాజేష్ కు సాలువాతో ఘనముగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఉద్యోగరీత్యా నిబద్ధతగా పని చేశారని, పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ప్రతి ఒక్కరి పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకున్నారని అన్నారు. సామాన్యులకు ఫ్రెండ్లీ పోలీస్ సింగ్ ద్వారా ప్రజల దృష్టిలో మంచి పోలీస్ ఆఫీసర్ గా మన్ననలను ఎస్.ఐ. రాజేష్ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సలాన రాఘవరావు, నక్క వెంకటరావు, టిడిపి నాయకులు మద్ది పోలినాయుడు తదితరులు ఉన్నారు

### ఎక్సైజ్ శాఖ అధికారులు

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




సాలూరు రూరల్, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

సాలూరు పట్టణంలో ఉన్న ఎక్సైజ్ శాఖ స్టేషన్ ఆవర ణలో గురువారం ఉదయం సీఐ ఎం.వెంకటరావు,ఎస్ ఐ జె.సంధ్యారాణి , సిబ్బంది తమ మాతృశాఖ అయిన ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖగా ఏకీకరణ చేయడం తో సీఎం చంద్రబాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు.రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. అనం తరం సీఐ మాట్లాడుతు గత ప్రభుత్వం ఎస్ఇబి శాఖ ఏర్పాటు చేసిందో వాటి యొక్క 12 జీఓలను ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 84 ప్రకారం రద్దు చేసిందని స్పష్టం చేసారు.అంతేకాకుండా మా డిపార్ట్మెం ట్ తరపున మరొక్కసారి థ్యాంక్యూ సీఎం సార్ అలాగే థాంక్యూ ఎక్సైస్ శాఖ మంత్రి సార్ అని ఆనందం వ్యక్తం చేసారు.

## చలిసింగం గ్రామానికి తరలివెళ్లిన వైద్య సిబ్బంది



రావికమతం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

మండలంలో చీమలపాడు పంచాయతీ గిరిజన గ్రామం చలిసింగం గ్రామానికి వైద్య సిబ్బంది తరలి వెళ్లారు. కేవలం కాలిబాట మాత్రమే ఉన్న ఈ ఏ గ్రామ గిరిజనుడుకు మలేరియా వ్యాధి సోకింది. అధికారికంగా ఈ వ్యాధి ధ్రువీకరణ కావడంతో మరింత మందికి ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకునే జాగ్రత్త చర్యలో భాగంగా కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఎత్తైన కొండ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేయించారు. గ్రామం మొత్తం దోమల నివారణకు ఎబెట్ ద్రావణం పిచికారి చేశారు. జ్వరం, వాతనపులు కీళ్ల నొప్పులు ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి రజిని మాట్లాడుతూ దోమకాటు కారణంగా మలేరియా వ్యాధి కి గ్రామస్తులు గురిఅవుతారని తెలిపారు. ఈ కారణంగా ఇంటి పరిసరాల్లో వాడుక నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం నీరు మొత్తం ఖాళీ చేసి పాత్రలు బోర్లించాలని సూచించారు. రాత్రి వేళలో విధిగా దోమతెరలు ఉపయోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి పాతాళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలతో సృష్టించిన వన్ బి ని తక్షణమే రద్దు చేయాలి

### గ్రామస్తులు డిమాండ్

రామభద్రపురం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

మండల పరిధిలో తారాపురం గ్రామంలో చింతలమ్మ తల్లి దేవాలయం భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం గ్రామస్తులు డిమాండ్ చేశారు ఈ మేరకు తాసిల్దార్ ఆకుల సులోచన రాణి సంఘటన స్థలానికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు కొంతమంది తప్పుడు పత్రాలు సృష్టించి వన్ బిను తక్షణమే రద్దు చేయాలని గ్రామస్తులు కరాకండిగా చెప్పారు సుమారు 58 సెంట్లు భూమిని ఎన్నో ఏళ్ళు కిందట చింతలమ్మ తల్లికి దానం ఇచ్చారని అయితే ఆ భూమిని అక్రమాన చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇటువంటి ప్రయత్నాలు తిప్పుకొట్టాలని ఎంపీటీసీ ప్రతినిధి బేవర చెన్నారావు పిల్లా శ్రీనివాసరావు పొట్టంగి తమ్మి నాయుడు బేవర చిన్నమ్మ తల్లి దుంప భాస్కరరావు కోరారు ఎట్టి పరిస్థితిలో ఈ భూమిని అన్యాక్రాంతం అయితే గ్రామస్తులందరితో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు దీనిపై తాసిల్దార్ ఆకులసులోనరాణి వివరణ కోరగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆరేళ్ళుగా ఒకే ఆకారంతో వినాయక మట్టి విగ్రహాన్ని పూజిస్తున్న గ్రామస్తులు



నరసన్నపేట, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

నరసన్నపేట మండలం మాకివలస గ్రామం విశ్వబ్రాహ్మణ వీధిలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తులు వీధివాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. విగ్రహ నిర్మాణంలో గత ఆరు ఏళ్లుగా ఒకే విధానాన్ని అవలంబిస్తూ మట్టితో నిర్మించిన ఒకే ఆకారం గల వినాయక ప్రతిమను వినాయక చవితి నాడు ప్రతిష్టించి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులందరికీ స్వామివారి ప్రసాదాన్ని అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని కమిటీ సభ్యులు తెలియజేశారు. ప్రతిరోజు గణపతి మందిరం వద్ద భజన సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కూడా గ్రామస్తులు సహకారంతో నిర్వహిస్తున్నామని వినాయక నవరాత్రి మహోత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## జీ తెలుగులో ఆదివారం హంగామా

విశాఖపట్నం, సెప్టెంబరు 12, మేజర్‌న్యూస్:



జీ తెలుగు ఈ ఆదివారంమరిన్ని ప్రత్యేక కార్యక్రమాలతో అలరించేందుకు సిద్ధమైందని థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న మెగా సినిమా 'భోళా శంకర్' ను వరల్డ్ ప్రీమియర్ గా ఈ ఆదివారం అందిస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు.అంతేకాదు చిన్న పిల్లల్లోని టాలెంట్నిప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు చూపే సక్సెస్ఫుల్ రియాలిటీ షో డ్రామాజూనియర్స్ సీజన్ 7 తుది అంకానికి చేరుకుందని ఆలోచింపజేసే స్కిట్స్, చిచ్చర పిడుగుల ప్రదర్శనతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన డ్రామా జూనియర్స్సీజన్ 7 గ్రాండ్ ఫినాలే రెండు భాగాలుగా ప్రసారం కానుందన్నారు.మెగాస్టార్ చిరంజీవి, తమన్నా,కీర్తి సురేష్ నటించిన భోళా శంకర్ సెప్టెంబర్ 15, ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు, డ్రామా జూనియర్స్ సీజన్ 7 గ్రాండ్ ఫినాలేపార్ట్ 1 రాత్రి 9గంటలకు, ప్రసారమవుతాయని, జీ తెలుగు అందిస్తున్న ఆదివారం హంగామా మెగాస్టార్ మెగామూవీ భోళా శంకర్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్తో ప్రారంభం కానుందన్నారు అన్ని భావోద్వేగాలమధ్య గణేష్ పండుగ గురించి ఫన్నీ స్కిట్స్, టైమ్ ట్రావెల్ ఎక్స్ పీరియన్స్కిట్స్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయని డ్రామా జూనియర్స్ సీజన్ 7 గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ సెప్టెంబర్15న మొదటిభాగం, సెప్టెంబర్22నరాత్రి 9గంటలకు రెండవ భాగం ప్రసారం కానుందని,అంతేకాదు సీరియల్స్ మేఘసందే శం, పడమటిసంధ్య రాగం ప్రత్యేక ఎపిసోడ్ మహాసంగమం సెప్టెంబర్ 14, 15 తేదీల్లోరాత్రి 7.30గంటలకు ప్రసారం కానుందని . రెండు సీరియల్స్కు చెందిన నటీనటులు వినాయక చవితిఉత్సవాలను ఘనంగా జరుపుకోనున్నా రన్నారు.